www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
శనివారం
26 ఏప్రిల్ 2025

## విలేఖరులు కావలెను
కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను.
తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు..
సమకాలీన రజకీయాలు, సామాజిక అంశలపై అవగాహన ఉండి..
రియగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003



# పాక్‌ను రెండు ముక్కలు చేయాలి



### సీఎం రేవంత్‌రెడ్డి

### ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

**కలంజ్యోతి, హైదరాబాద్ :**
ఉగ్రదాడులతో దేశాభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న పాక్ ను రెండు ముక్కలు చేసిన తగిన గుణపాఠం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 140 కోట్ల మంది ప్రజలు ఏకమై ఉగ్రవాదంపై పోరాడాలని పిలుపునిచ్చారు. భారత్‌లోకి చొచ్చుకొచ్చి.. పాక్ ఉగ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనలో సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో నగరవాసులు పాల్గొని పహల్గాం మృతులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. 'ఉగ్రవాదంపై పోరులో 140 కోట్ల మంది ప్రజలు ప్రధాని వెంట ఉంటారు. ఈ విషయంలో మోదీకి మద్దతు తెలుపుతున్నా. బాధిత కుటుంబాలకు అండగా ఉండాల్సిన అవసరం ఉంది. 1971లో పాకిస్థాన్‌కు ఇందిరాగాంధీ గట్టిగా బుద్ధి చెప్పారు. ఆనాడు ఇందిరాగాంధీని దుర్గామాతతో వాజ్‌పేయి పోల్చారు. మరోసారి పాకిస్థాన్‌ను ఓడించాలి. పీవోకేను భారత్‌లో కలపాలి. ఇందిరాగాంధీని గుర్తుకు తెచ్చుకుని పాక్‌కు మరోసారి గట్టిగా బుద్ధి చెప్పాలి. అభివృద్ధి పథంలో నడుస్తున్న భారత్‌పై ఉగ్రదాడి జరిగింది. పార్టీలు, సిద్ధాంతాలకు అతీతంగా ఉగ్రవాదంపై పోరు జరపాలి. అందరం ఏకమై తీవ్రవాదాన్ని అంతం చేసి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి. ఉగ్రదాడికి పాల్పడిన వారికి కఠినంగా శిక్షించాలి'అని అన్నారు.





## భాగ్యనగరంలో
# 208 మంది పాకిస్థానీలు

- 200 మంది పాతబస్తీలోనే..
- ఎస్ బీ అధికారుల విచారణ లో వెల్లడి
- బహదూర్ పుర, చాంద్రయాణ గుట్ట, మదీనా, చార్మినార్ ప్రాంతాల్లో నివాసాలు
- 39 మందికి బిజినెస్ వీసాలు
- 156 మందికి లాంగ్ టర్మ్ వీసాలు
- 13 మందికి షార్ట్ టర్మ్ వీసాలు
- హైదరాబాద్ సీపీ అంతర్గత విచారణ
- కేంద్రం ఆదేశాలు అమలు చేసే పనిలో పోలీసులు
- రెండు రోజుల్లో దేశ వీడాలన్న అమిత్ షా

2లో



## చివరి దశకు సహాయక చర్యలు

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** నాగర్ కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం ఎడమ గట్టు ఎస్ఎల్బీసీ సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలు చివరి దశకు చేరుకున్నాయి. సొరంగంలో చిక్కుకున్న ఆరుగురి కోసం 62 రోజులుగా గాలింపు చర్యలు కొనసాగుతున్నా యి. మట్టి, బురద తొలగింపు దాదాపు పూర్తి అయినప్పటికీ డేంజర్ జోన్ సమీపంలో మాత్రం సహాయక చర్యలు ప్రారంభించలేదు. ప్రభుత్వం ఈ విషయంపై శనివారం ఏదో ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఆ తర్వాత సహాయక చర్యలు కొనసాగే అవకాశం ఉంది.



## న్యాయవాదుల విధుల బహిష్కరణ

**నా తెలంగాణ, నిర్మల్ :** కశ్మీర్ లోని పహల్గామ్ లో తీవ్రవాదులు మతం పేరు అడిగి మరీ అమాయకులను మట్టుబెట్టిన ఉదంతాన్ని నిరసిస్తూ నిర్మల్ జిల్లా కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. తమ నిరసనలో భాగంగా వారు శుక్రవారం నల్ల రిబ్బన్ లను ధరించి విధులను బహిష్కరించారు. తీవ్రవాదులు తమ ఉనికిని చాటుకునేందుకు మతాన్ని అడ్డుపెట్టుకుని మారణకాండకు పాల్పడటం అమానుషమని న్యాయవాదులు పేర్కొన్నారు.



## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**కలంజ్యోతి, వీణవంక:** మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నేత మారముల్ల కొంరయ్య తల్లి మారముల్ల లచ్చవ్వ శుక్రవారం అనారోగ్యంతో కన్నుముశారు. ఈ క్రమంలో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. కొంరయ్య గతంలో గ్రామ సర్పంచిగా పనిచేశారు. ఆయన హయంలో గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆయనకు మతృవియోగం గ్రామ ప్రజలను కలచి వేసింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి కొంరయ్య కుటుంబాన్ని పరామర్శించి, ఆమె మృతికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు రాజీరెడ్డి, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవి, దొమ్మటి రాజమల్లు గౌడ్, నామని విజేందర్, న్యాలీ సంపత్, దావు రాజు, దుబాసి దిలీప్ ఉన్నారు.

# భాగ్యనగరంలో 208 మంది పాకిస్థానీలు



**కలంజ్యోతి, హైదరాబాద్ :** భాగ్యనగరంలో 208 మంది పాకిస్థానీయులు ఉన్నారు. కేంద్రం ఆదేశాల మేరకు దాయాది దేశస్థులు గుర్తించే పనిలో పడ్డారు హైదరాబాద్ పోలీసులు. సీసీఎస్ తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా పాకిస్థానీయు లను ఏప్రిల్ 27 లోపు భారత్ వీడాలని ఆదేశాలు జారీ చేసింది. అందుకు అనుగుణంగా శుక్రవారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి పాక్ పౌరులను గుర్తించి పంపించేయాల్సిందిగా కోరారు. దాంతో హైదరాబాద్ పోలీసులు కూడా తెలంగాణలో ఎంత మంది పాకిస్థానీయులు ఉన్నారనే వేట మొదలు పెట్టారు. వారు తీసుకున్న వీసాలు ఏంటి.? ఇక్కడ ఏం చేస్తున్నారనే అంశాలపై ఆరా తీస్తున్నారు. స్పెషల్ బ్రాంచ్ పోలీసులు శుక్రవారం చేసిన విచారణలో హైదురాబాద్ లో మొత్తం 208 మంది పాక్ పౌరులు ఉన్నట్టు వెల్లడించారు.

**200 మంది పాతబస్తీలోనే..**

భాగ్యనగరంలో మొత్తం 208 మంది పాకిస్థానీయులు ఉండగా.. అందులో 200 మంది పాతబస్తీలో నివాసముంటున్నట్టు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా గతంలో పాక్ పౌరులు ఎక్కడ తలదాచుకున్నారనే అంశాలను పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా ఎస్ బీ అధికారుల విచారణలో పాతబస్తీలోనే ఉన్నట్టు తేలడంతో ఏఏ ప్రాంతాల్లో ఉంటున్నారనే కోణంలో విచారణ సాగించారు. ముఖ్యంగా వారు హైదరాబాద్ సౌత్ జోన్ కు సంబంధించిన ప్రాంతాల్లోనే నివాసం ఉంటున్నట్టు గుర్తించారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ప్రత్యేకంగా ఈ అంశాలపై దృష్టి పెట్టి అంతర్గతంగా విచారణ సాగిస్తున్నారు. బహదూర్ పుర, చాంద్రయణ గుట్ట, మదీనా, చార్మినార్ వంటి ప్రాంతాల్లో వీరు తలదాచుకున్నారు.

**156 మందికి లాంగ్ టర్మ్ వీసాలు**

పాక్ పౌరులు వివిధ వీసాలపై భాగ్యనగరానికి చేరుకున్నారు. వారిలో లాంగ్ టర్మ్ వీసాలు పొందిన వారు 156 మంది ఉన్నారు. 39 మంది బిజినెస్ వీసాలు, 13 మంది షార్ట్ టర్మ్ వీసాలతో మన దేశంలోకి అడుగు పెట్టారు. పోలీసులు వివిధ కేటగిరీల్లో వీసాలు పొందిన వారిలో అందుకు తగ్గట్టుగానే వ్యవహారాలు సాగిస్తున్నారా.? లేదా.? అనే కోణంలోనూ విచారణ సాగిస్తున్నారు. బిజినెస్ వీసాల్లో వచ్చిన వారు ఏం వ్యాపారాలు చేస్తున్నారు.? ఎక్కడెక్కడ చేస్తున్నారు.? వంటి అంశాలను సేకరిస్తున్నారు. లాంగ్ టర్మ్ లో వచ్చిన వారు ఆ ఆప్షన్ నే ఎందుకు ఎంచుకున్నారు. వారికి లాంగ్ టర్మ్ వీసా ఎందుకు అని ప్రశ్నిస్తున్నట్టు సమచారం.

**రెండు రోజుల్లో దేశ వీడాలన్న అమిత్ షా**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నీ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఆఫీస్‌కు అమిత్ షా ఫోన్ చేసి హైదరాబాద్‌లో పాకిస్తానీయులపై ఆరా తీశారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్ పౌరులను భారత్ విడిచి వెళ్లిపోవాలని కేంద్రం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పాక్ దేశస్తులను గుర్తించి వెనక్కి పంపాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహించి భారత్ మీదకు ఉసిగొల్పుతుందని ఆ దేశంలో దౌత్య సంబంధాలు రద్దు చేసింది. ఇండియాలో పాకిస్తాన్ హైకమిషన్ ఆఫీస్ కూడా ఖాళీ చేసి వెళ్లాలని విదేశాంగ శాఖ ఆదేశాలు పంపింది. కేంద్ర ఇచ్చిన గడువు ముగుస్తోండటంతో అన్నిరాష్ట్రాలను కేంద్రహోంశాఖ అలెర్ట్ చేసింది. అదే విధంగా పాక్, ఇండియా ఉద్రిక్త పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా కట్టుదిట్టమైన రక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ప్రధాన నగరాల్లో సెక్యూరీటీ హై అలర్ట్ చేశారు. పాతబస్తీ వంటి సున్నిత ప్రాంతాల్లో పరిస్థితులను అదుపులో ఉంచేందుకు పోలీసులు హై అలర్ట్ ప్రకటించి పాక్ పౌరులను వెనక్కి పంపించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్రం విధించిన గడువుకు మరో రెండు రోజులు మాత్రమే ఉన్నది. 27 తేదీ నాటికి వారిని పాక్ కు పంపించేయాలని భారత ప్రభుత్వం భావిస్తున్నది.

# నాకు న్యాయం చేయండి

### నా భూమి.. నాకు ఇప్పించండి

### ఓ బాధితురాలి ఆవేదన

**కలంజ్యోతి, నాగారం :** నా భూమిని నాకు ఇప్పించి నాకు న్యాయం చేయండి మహా ప్రభో.. అని మండల పరిధిలోని వర్ధమానుకోటకు చెందిన బుర్ర మణెమ్మ విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టరుకు మొర పెట్టుకున్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని ఇన్స్పెక్షన్ బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను కష్టపడి సర్వేనెంబర్ 559/అ/2 లో 39 గంటల భూమిని కొనుగులు చేశానని తెలిపారు. ఆ భూమిని తన కొడుకు అయినా బుర్ర నరేష్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించినట్లు తెలిపారు. 2021లో తన కొడుకు అనారోగ్యంతో మరణించగానే తనకు తెలియకుండా ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ నాయకులు రెవెన్యూ అధికారులకు లంచం ఇచ్చి దొంగచాటుగా ఆ భూమిని తన కోడలు పేరు మీదికి మార్పించారని వాపోయారు. విషయం తెలుసుకొని తనకు అన్యాయం చేయొద్దని ఆ పెద్దమనిషి కాళ్ల మీద పడగా తనను తన్ని నెట్టివేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. 'నా భూమిని నాకు తెలియకుండా మార్పించడానికి మీరు ఎవరు?' అని నిలదీసి అడగడంతో తన కోడలు పేరుమీద నుంచి మరో బీఆర్ఎస్ పార్టీ నాయకుడి పేరు మీదకి మార్పించినారని ఆరోపించారు. మా గ్రామానికి చెందిన పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తన భూమిని కాజేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్



స్పందించి తన భూమిని తనకు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. తనకు న్యాయం జరగక పోతే.. చావేదిక్కు అని విచారం వ్యక్తం చేశారు.

కలంజ్యోతి 3
శనివారం 26.04.2025 General News

# పాక్ పౌరులను వెనక్కి పంపండి

**సీఎంకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఫోన్**

- రాష్ట్రంలో ఉంటోన్న పాకిస్థానీయుల వివరాలు కేంద్రానికి పంపండి
- పాకిస్థానీలు వెంటనే తెలంగాణ వీడాలి : డీజీపీ జితేందర్
- ఈ నెల 27 తర్వాత వీసాలు రద్దవుతాయి
- మెడికల్ వీసా దారులకు ఈ నెల 29 వరకు గడువు



**కలంజ్యోతి, హైదరాబాద్ :**

విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, ఇతర కారణాలతో రాష్ట్రంలో ఉంటోన్న పాకిస్థాన్ పౌరులను వెంటనే వారి స్వదేశానికి తిరిగి పంపాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన అన్ని రాష్ట్రాల సీఎంలకు ఫోన్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, పాకిస్తానీయుల (అధికారికంగా, అనధికారికంగా) ఉంటోన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ దేశస్తులను వెంటనే గుర్తించి వెనక్కి పంపాలని ఆదేశించారు. అలాగే స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయుల డేటాను కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే హైదరాబాద్ నగరంలో ఉన్న పాకిస్థానీయులపై పోలీసులు ఫోకస్ పెట్టారు. అందుకు సంబంధించి వివరాలను కూడా సేకరించారు. తాజా సమాచారం ప్రకారం హైదరాబాద్ నగరంలో 208 మంది పాకిస్థానీయులు ఉన్నట్లుగా తేల్చారు. ఈ మేరకు హైదరాబాద్ పోలీసులు కీలక ప్రకటన చేశారు. మరో 48 గంటల్లో పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లిపోవాలని సూచించారు. మరోవైపు పాకిస్థాన్ పౌరులు వెంటనే వెళ్లిపోవాలనీ, ఇకపై వారిని భారత్‌లోకి అనుమతించేదని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడితో హై అలర్ట్ ప్రకటించిన కేంద్రం.. ఈ దాడి వెనక పాక్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించింది. ఈ నేపథ్యంలో దాయాది దేశంతో దౌత్య సంబంధాలు పూర్తిగా తెంచుకుకుంది. ఇందులో భాగంగానే పాక్ పౌరులకు జారీ చేసిన అన్ని రకాల వీసాలను రద్దు చేసి.. వారం రోజుల్లోగా దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. ఈ క్రమంలో దేశంలో ఉంటోన్న పాకిస్థానీయుల వివరాలు సేకరిస్తోంది. వీసాలతో కొనసాగుతోన్న వారందరూ వారం రోజుల్లోగా దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో అప్రమత్తమైన తెలంగాణ సర్కార్.. రాష్ట్రంలో ఉంటోన్న పాక్ పౌరుల వివరాలను సేకరించారు. హైదరాబాద్ లో మొత్తం 208 మంది పాకిస్తానీయులు ఉన్నట్లు గుర్తించారు. వీరిలో 156 మందికి లాంగ్ టర్మ్, 13మందికి షార్ట్ టర్మ్, 39 మందికి బిజినెస్ వీసాలు ఉన్నట్లు తేలింది.

**వీడకపోతే కఠినంగా వ్యవహరిస్తాం : డీజీపీ జితేందర్**

తెలంగాణలో ఉన్న పాకిస్తానీయులు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలని రాష్ట్ర డీజీపీ జితేందర్ ఆదేశించారు.ఈ నెల 27వ తేదీ తర్వాత వీసాలు రద్దు చేస్తామన్న ఆయన ఆలోపే వెళ్లిపోవాలని సూచించారు మెడికల్ వీసా దారులకు ఈనెల 29వ తేదీ వరకూ అవకాశం ఇస్తామని.. ఆ తర్వాత క్షణం కూడా ఇక్కడ ఉండటానికి వీల్లేదని కఠిన ఆదేశాలు జారీ చేశారు. అక్రమంగా తెలంగాణలో ఉండాలనుకుంటే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. జల్లెడ పట్టి బయటకు తీసుకొస్తామని హెచ్చరించారు. న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పనిచేయవనీ మెడికల్ వీసాల మీద ఉన్నవారికీ ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉందని ఆయన స్పష్టం చేశారు. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదని ఆయన వివరించారు. పాకిస్థానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుంచి వెళ్లొచ్చని, ఏప్రిల్ 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుందని ఆయన తెలిపారు.



## జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగాపూర్ణచంద్రరావు బాధ్యతలు స్వీకరణ

**కలంజ్యోతి, మంచిర్యాల :** జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా వి.పూర్ణచంద్రరావు శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



## విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం

### మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**కలంజ్యోతి, మంచిర్యాల :** విద్యార్థుల కోసం వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సైన్స్ వేసవి శిబిరం 2025ను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి మధుబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిత్య జీవితంలో సైన్స్ ఎంతగా ఉపయోగపడుతుందో విద్యార్థులు నిశితంగా గమనించాలన్నారు. వాటి వెనుక ఉన్న సూత్రాలను అర్థం చేసుకోవాలని తెలిపారు. చాలా మంది సైన్స్ సూత్రాలను తెలియకుండా వినియోగిస్తున్నారని, సైన్స్ లోని సూత్రాలను తెలుసుకునేందుకు వేసవి శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పాఠ్య పుస్తకాలలో పాఠ్యాంశాల వారిగా నేర్చుకుంటారని, కానీ ఇక్కడ ఆలోచనలోకి వచ్చే ప్రతి సమస్యను పరిష్కారం తెలుస్తుందని, ప్రతి విద్యార్థి ఆలోచన శక్తిని పెంపొందించుకునేలా ఈ శిబిరం విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత పెరుగుతున్న దృష్ట్యా శిబిరానికి వచ్చే విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఇప్పటి వరకు 186 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వారిలో 120 మందికి అవకాశం కల్పించడం జరిగిందని, విద్యార్థులను ఆలోచింపజేసేలా ప్రయోగాలతో విషయ పరిజ్ఞానాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు చౌదరి శ్రీనివాస్, సత్యనారాయణ మూర్తి, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్ గ్రామానికి రేషన్ షాప్ కేటాయించాలి



**కలంజ్యోతి, నాగారం :** శాంతినగర్ గ్రామంలో చౌకధరల దుకాణం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని 150కి పైచిలుకు రేషన్ కార్డులు ఉన్న ఈ గ్రామంలో రేషన్ షాప్ లేక దాదాపు 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్మాపురం గ్రామానికి వెళ్లి ప్రతి నెల వృద్ధులు, వితంతువులు రవాణా సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి శాంతినగర్ గ్రామానికి చౌక ధరల దుకాణానికి ఏర్పాటు చేయాలని నాగారం మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్, అన్నారు. కార్యక్రమంలో నాగారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, షేక్ జానీ, మల్లేపాక ప్రవీణ్, పొదిల ప్రవీణ్, షేక్ సలీం, యాదగిరి గద్దల, సుంకరి బన్నీ, జెర్రిపోతుల సంపత్ పాల్గొన్నారు.



## వక్ఫ్ ఆస్తుల సంరక్షణకే

# వక్ఫ్ సవరణ బిల్లు

**బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

**కలంజ్యోతి, మల్యాల :** వక్ఫ్ ఆస్తులను సంరక్షించేందుకే సవరణ బిల్లు 2025ను నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల శాఖ అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు కన్వీనర్ గా మల్యాల పట్టణంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో ఏర్పాటు చేసిన వక్ఫ్ సవరణ చట్టం మండల కార్యశాలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతమైన సంస్థగా ఉన్న భారతీయ వక్ఫ్ బోర్డ్ ఆదీనంలో దేశంలోని మెట్రో నగరాలు రాష్ట్ర రాజధానులు పెద్ద పట్టణాలు జిల్లాలలో 39 లక్షల ఎకరాల భూములుంటే ఒక్కో ఎకరానికి కనీసం రూ.500 ఆదాయం కూడా రాకపోవడం, దాతలు సూచించినట్టుగా వృద్ధాలయాలు, వైద్యాలయాలు, విద్యాలయాలు, అల్లాహ్ ఆలయాలు, స్త్రీ సంరక్షణ లాంటి ధర్మ కార్యాలకు కాకుండా ఫైవ్ స్టార్ హోటళ్లు, షాపింగ్ మాల్స్ లాంటి వాటికి ఉపయోగించడం వాటి నుండి కూడా నామ మాత్రపు కిరాయి తీసుకుంటూ అవినీతికి పాల్పడటం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నడిబొడ్డున చార్మినార్ పక్కనే ఉన్న పత్తర్ ఘట్టీ లో వాక్స్ బోర్డు కు 900 దుకాణాల సముదాయం ఉంటే ఒక్కో దుకాణానికి రూ.ఐదు నుంచి రూ.పది లక్షల కిరాయి అక్కడి మార్కెట్లో నడుస్తూ ఉంటే వక్స్ బోర్డు కు మాత్రం రూ.600 నుంచి రూ.1000 కిరాయి రావడం వక్ఫ్ బోర్డులో వేళ్లూనుకున్న అవినీతికి తార్కాణం అన్నారు. వక్ఫ్ చట్టం గురించి కూడా కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాన్ని ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పొన్నం సాయికుమార్ గౌడ్, సాయికిరణ్, బొబ్బిలి వెంకటస్వామియాదవ్, నులుగొండ సురేష్, కిల్లేటి రమేష్, కొడిదిల రాజయ్య, గడ్డం నడిపి మల్లేశం, అవుదుర్తి రమా, కోన శ్రీనివాస్, పిల్లి రాజశేఖర్, మల్లేశం యాదవ్, గుండేటి గంగారం, రూత్త కిషన్, నీలం రవి, తిరుపతి, సందీప్, మారుతి, ఆనందం, శ్రీధర్ గౌడ్, సంఘ శంకర్, గోవర్ధన్ రెడ్డి, చిన్న మల్లేశం, రాజకుమార్, అనంతరెడ్డి, జీవన్ రెడ్డి, రాజేశం , పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మినీ జాబ్ మేళాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగవకాశాలు

**జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ**

**కలంజ్యోతి, మంచిర్యాల :** జిల్లా ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మినీ జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగవకాశం కల్పించడం జరిగిందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ తెలిపారు. ఈ జాబ్ మేళాలో 80 ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించి 87 మంది హాజరయ్యారని, 25 మంది అభ్యర్థులు శ్రీవిజయ బయో ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెన్ కంపెనీ పోస్టులకు ప్రాథమికంగా ఎంపిక కాగా 18 మంది అభ్యర్థులు నియామకం అయ్యారని తెలిపారు. ఈ మినీ జాబ్మేళా కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్, వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్రావు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రై.లి., శ్రీవిజయ బయో ఫెర్టిలైజ్స్ ప్రై.లి., మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థల ప్రతినిధులు రాజు, వీరస్వామి, బాలకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

- కేంద్రానికి మావోయిస్టుల విజ్ఞప్తి
- మావోయిస్టు బస్తర్ ఇన్‌ఛార్జ్ రూపేష్ పేరుతో ప్రకటన
- చర్చలకు సిద్ధమంటూ వేడుకోలు
- బలగాలకు సన్ స్ట్రోక్



**కలంజ్యోతి, ములుగు :**

ములుగు జిల్లాలోని కర్రెగుట్టలో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. మావోలను ఏరివేసేందుకు భద్రతా దళాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. మావోయిస్టు సుప్రీం కమాండర్ హిడ్మాతో పాటు భారీగా మావోయిస్టులు కర్రెగుట్టల్లో ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. మూడు రోజులుగా ఆపరేషన్ కొనసాగుతోంది. సైనిక ఆపరేషన్ తో వణికిపోయిన మావోలు కర్రెగుట్ట ఆపరేషన్‌ను వెంటనే ఆపాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకు రావాలని వేడుకున్నారు. మావోయిస్టు బస్తర్ ఇన్‌ఛార్జ్ రూపేష్ పేరుతో ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సరిహద్దులో కొనసాగుతున్న సైనిక ఆపరేషన్‌ను వెంటనే ఆపాలని ఆ లేఖలో ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

**ఆపరేషన్ కగార్‌కు సన్ స్ట్రోక్**

కేంద్ర భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్ కగార్‌కు సన్ స్ట్రోక్ అడ్డంకిగా మారింది. బీజాపూర్ తెలంగాణ సరిహద్దుల్లో కూంబింగ్ చేస్తున్న భద్రతా బలగాలకు వడ దెబ్బ తగిలింది. వడ దెబ్బ తగిలి 40 మంది జవాన్లు డీ హైడ్రేషన్‌కు గురయ్యారు. తీవ్ర అస్వస్థతకు గురవడంతో.. ఆర్మీ హెలికాప్టర్‌లో భద్రాచలం హాస్పిటల్‌కు తరలించారు. సన్ స్ట్రోక్‌కు గురైన భద్రతా బలగాలకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. దాదాపు 20 వేల మందికి పైగా సిబ్బంది మావోయిస్టుల వేట సాగిస్తున్నాయి. కర్రె గుట్టలను చుట్టుముట్టి.. మావోయిస్టులపై దాడికి పాల్పడుతున్నారు. కర్రెగుట్టల చుట్టూ.. ఉత్తరాన ఛత్తీసగఢ్‌లోని పూజారి కాంకేర్, తూర్పున భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల, దక్షిణాన ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, తూర్పున ఇంద్రావతి నది ప్రాంతాల్లో కూంబింగ్ కొనసాగుతోంది. మూడు రోజులుగా ఆపరేషన్ కర్రె గుట్టలు కొనసాగుతోంది. అయితే, ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో.. బద్రతా సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చాలా మంది సన్‌స్ట్రోక్‌తో సతమతం అవుతున్నారు. కూంబింగ్ చేస్తున్న భద్రతా బలగాలు.. అధిక ఉష్ణోగ్రతల కారణంగా అస్వస్థతకు గురవుతున్నారు. మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న ఈ గుట్టలను జల్లెడపట్టేందుకు భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. మావోయిస్టులను గుర్తించేందుకు హెలికాప్టర్లు, డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. తాజాగా డ్రోన్లతో చేపట్టిన దాడుల్లో ముగ్గురు మహిళా నక్సల్స్ మృతి చెందారు. ఇదే విషయాన్ని బస్తర్ ఐజీ సుందర్ రాజ్ వెల్లించారు. అయితే, చనిపోయిన మావోయిస్టులు హిడ్మా దళానికి చెందిన వారుగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల

# పరిష్కారానికి కృషి చేయండి

**బీజేఎల్పీ నేత ఏలేటికి వినతిపత్రం**



**కలం జ్యోతి, నిర్మల్ :** రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పెండింగ్ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా ఉద్యోగ సంఘాల జె ఏ సి నాయకులు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని కలిసి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు తమ 57 డిమాండ్లతో కూడిన సమస్యల వినతిపత్రాన్ని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి అందజేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పక్షాన ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి తమ సమస్యలను లను నెరవేర్చే దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులకు హక్కుగా రావల్సిన డీఎలు, పీ ఆర్ సి లు దాటవేసేలా ప్రభుత్వం తీరు ఉందని ఎద్దేవా చేశారు. త్వరలో ముఖ్య మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వెళ్తానని, అసెంబ్లీలో సైతం ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు సభ్యులు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# ఉగ్రదాడి హేయం

## బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి

కలంజ్యోతి, నిర్మల్ : కశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటీ మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన హిందూ యాత్రికుల ఆత్మకు శాంతి చేకూరాలని శుక్రవారం పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ అంబేద్కర్ చౌక్ నుంచి కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగ్రవాద మతోన్మాద దాడిని తీవ్రంగా ఖండించారు. దేశ ప్రజలంతా ఒక్కతాటిపైకి రావాల్సిన సమయం వచ్చిందన్నారు. వారికి తగిన విధంగా శిక్షించేందుకు నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ ఘటనలో మరణించిన 28 మంది యాత్రికుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు




# ఆర్మీ నర్సింగ్ కాలేజీ వెబ్‌సైట్ హ్యాక్ చేసిన పాక్ హ్యాకర్లు..



**న్యూఢిల్లీ :** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరాయి. దాంతో ఇరు దేశాలు పోటాపోటీగా కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఈ తరుణంలో భారత ఆర్మీకి చెందిన నర్సింగ్ కాలేజీ వెబ్‌సైట్ హ్యాక్ అయ్యింది. పాకిస్థాన్‌కు చెందిన హ్యాకర్ గ్రూప్ టీమ్ ఇన్‌సేన్ పీకే ఈ హ్యాకింగ్‌కు పాల్పడింది. ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వెబ్‌సైట్ హ్యాక్ అయినట్లు శుక్రవారం గుర్తించారు. రెండు దేశాల సిద్ధాంతాలకు సంబంధించిన అంశాలతోపాటు ఇతర విషయాలను హ్యాకర్లు అందులో ఉంచారు. ఆడియో సందేశాలను పోస్ట్ చేశారు. కాగా, ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌ను ఆర్మీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వహిస్తున్నది. దాని వెబ్‌సైట్ హ్యాక్ కావడంపై ఆ సంస్థ స్పందించింది. హ్యాకింగ్‌ను తొలగించేందుకు ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ సహాయం తీసుకుంటున్నట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి. అయితే పహల్గామ్‌లో ఉగ్రదాడి తర్వాత ఈ సంఘటన జరగడం కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ సంస్థల వెబ్‌సైట్ల భద్రతను మరింతగా పర్యవేక్షిస్తున్నారు.

Cinema
కలంజ్యోతి
శనివారం 26.04.2025

# ఆ బంధానికి పేరు పెట్టలేను



సినీ హీరోయిన్ సమంత తాజాగా కోలీవుడ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో 'గోల్డెన్ క్వీన్' పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె తన కెరీర్, వ్యక్తిగత బంధాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా నటుడు, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ తో తనకున్న అనుబంధం గురించి ఆమె భావోద్వేగంగా మాట్లాడారు. తనకు ఆరోగ్యం బాగాలేని క్లిష్ట సమయంలో రాహుల్ రవీంద్రన్ అండగా నిలిచాడని తెలిపారు. 'ఉదయం నుంచి సాయంత్రం వరకు నాతోనే ఉంటూ రాహుల్ నన్ను జాగ్రత్తగా చూసుకున్నాడు. మా బంధానికి ఓ పేరు పెట్టలేను. స్నేహితుడా, సోదరుడా, కుటుంబ సభ్యుడా అనేది చెప్పలేను' అంటూ రాహుల్‌పై తనకున్న అభిమానాన్ని వ్యక్తపరిచారు. అభిమానుల మద్దతు తన అదృష్టమని, తన కష్టం, లక్ వల్లే ఇంత ఆదరణ లభిస్తోందని ఆమె పేర్కొన్నారు. కెరీర్ గురించి మాట్లాడుతూ, 'మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని బట్టి కెరీర్ ఎలా ఉంటుందో చెప్పలేం. తెలిసీ, తెలియక తీసుకునే ఎన్నో నిర్ణయాలు మన ప్రయాణంపై ప్రభావం చూపుతాయి' అని సమంత అన్నారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న దర్శకురాలు సుధ కొంగర సమంతపై ప్రశంసలు కురిపించారు. తాను సమంతకు పెద్ద అభిమానినని, గత ఐదేళ్లుగా ఆమెను దగ్గర నుంచి చూస్తున్నానని తెలిపారు.